ఉద్యమకారులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

ప్రగతి భవన్‌లో వినతి పత్రం అందజేస్తున్న రూబీస్టీవెన్‌సన్

గోల్నాక, మే 9 : గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలని ఉద్యమకారుల సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షుడు రూబీ స్టీవెన్ సన్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిండిగ వెంకన్న తో కలసి ప్రగతి భవన్ లో వినతి పత్రం సమర్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులకు ఎన్నికల్లో చెప్పిన విధంగా 250 గజాల స్థలం, గుర్తింపు కార్డులు ఇవ్వాలని పేర్కొన్నారు. నెలకు పదివేల రూపాయల పెన్షన్, హెల్త్ కార్డులు, ఉచిత బస్సు ప్రయాణం వంటి సౌకర్యాలు కల్పించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఎంతోమంది ఉద్యమకారులు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తమ జీవితాలను త్యాగం చేశారని అటువంటి ఉద్యమకారుల పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందించి ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని కోరారు.

న్యాయం చేయండి

హైదర్ గూడలోని ఎన్ఎస్ఎస్ లో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న పబ్బతి శ్రీకృష్ణ

హిమాయత్ నగర్, మే3: బాధ్యతాయుతమైన పోలీస్ వృత్తిలో అమాయక ప్రజలను మోసం చేస్తున్న ప్రస్తుత చే వేళ్ల ఏసీపీ కిషన్ గౌడ్ పై చర్యలు తీసు కుని బాధితుడికి న్యాయం చేయాలని మాల మహా నాడు జాతీయ అధ్యక్షుడు పబ్బతి శ్రీకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం హైదర్‌గూడలోని ఎన్ఎస్ఎస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాధితుడు డాక్టర్ బి. కృష్ణతో కలిసి పబ్బతి శ్రీకృష్ణ మాట్లాడారు. నాగర్‌కర్నూల్ జిల్లా, ఊరకొండ మండలం, రాచాలపల్లి లోని సర్వే నంబర్ 113 ఉ, 113అ , 113ఈ ,130లో ఏడు ఎకరాల 33 గుంటల భూమి ఉందని తెలిపారు. కుటుంబ అవసరాల నిమిత్తం తమ భూమిని విక్రయించేందుకు తన మిత్రుడు పవన్ సంప్రదించగా అతడి సోదరుడు చేవ్వేళ్ల ఏసీపీ కిషన్‌గౌడ్‌ను తనకు పరిచయం చేయగా తాను ఆ భూమిని అమ్మిస్తానని ఒప్పుకున్నాడు. ఆ భూమిని ఇతరులకు అమ్మి మూడేండ్లు గడిచినా డబ్బులు అతడి వద్ద పెట్టుకొని తనకు ఇవ్వకుండా బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వం స్పందించి తనకు న్యాయం చేయాలని బాధితుడు కృష్ణ మొరపెట్టుకున్నాడు.

రహదారుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు



గోల్నాకలో కార్పొరేటర్ లావణ్యతో కలసి సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

● ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

గోల్నాక, మే 9: అంబర్‌పేట నియోజకవర్గంలోని ప్రతి బస్తీ, కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణం చేపడుతున్నామని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. ఇందుకు సంబంధించి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. శుక్రవారం గోల్నాక డివిజన్ కమలానగర్‌లో రూ.38 లక్షల అంచనా వ్యయంతో కొత్తగా ఏర్పాటు చేయనున్న సీసీ రోడ్డు పనులను కార్పొరేటర్ దూసరి లావణ్యగౌడ్‌తో కలసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని అంబర్‌పేట, గోల్నాక, బాగ్‌అంబర్ పేట, కాచిగూడ, నల్లకుంట తదితర డివిజన్లలోని అన్ని బస్తీలు, కాలనీల్లో అధ్వానంగా మారిన రోడ్ల స్థానంలో కొత్త రోడ్ల నిర్మాణం చేపట్టినట్లు పేర్కొన్నారు. కోట్లాది రూపాయలు ఖర్చు చేసి రోడ్లు ఏర్పాటు చేశామని చెప్పారు. రోడ్ల నిర్మాణంతో పాటు మంచినీరు, డ్రైనేజీ పైప్‌లైన్ వ్యవస్థను ఆధునీకరిస్తున్నట్లు తెలిపారు. వీది దీపాల ఏర్పాటు, పార్కుల సుందరీకరణ వంటి అభివృద్ధి పనులు ముమ్మరంగా సాగుతున్నాయన్నారు. నియోజకవర్గం ప్రజల భాగస్వామ్యం, సహకారంతో అన్ని పనులు చేయడం జరుగుతుందని చెప్పారు.

సన్మానం

కార్మిక శ్రమశక్తి అవార్డు గ్రహీత, వాటర్‌వర్క్స్ ఎంప్లాయీస్ యూనియన్ అసోసియేట్ అధ్యక్షుడు జి. లక్ష్మీనారాయణను మూడవ డివిజన్ వాటర్‌వర్క్స్ అధికారులు శుక్రవారం సన్మానించారు. కాలనీలోని కార్యాలయంలో జనరల్ మేనేజర్ శ్రీనివాస్ నాయక్ సీనియర్ ఆఫీసర్ ప్రభాకర్ రెడ్డి లక్ష్మీనారాయణను సత్కరించి అభినందనలు తెలిపారు. శ్రీధర్, ధనరాజ్, సత్యనారాయణ, యాదగిరి పాల్గొన్నారు.
– అబిడ్స్, మే 9

మెహిదీపట్నంలో పోలీసుల కవాతు

ప్రజలలో శాంతిభద్రతలపై అవగాహనను పెంచడానికి గురువారం సాయంత్రం ఆసిఫ్ నగర్ పోలీస్ డివిజన్ పోలీస్లు మెహదీపట్నంలో కవాతు నిర్వహించారు. డీసీపీ చంద్రమోహన్ నేతృత్వంలో ఆసిఫ్ నగర్ ఏసీపీ విజయ్ శ్రీనివాస్, ఇన్స్పెక్టర్లు ఆనంద్, మల్లేశ్‌ల ఆధ్వర్యంలో కవాతును నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీపీ చంద్రమోహన్ మాట్లాడుతూ.. ప్రస్తుత పరిస్థితులలో ప్రజలలో ఉండే భయాందోళనలను దూరం చేయడానికి పోలీసులు కృషి చేయాలని అన్నారు. ప్రజలకు ఎలాంటి అపోహలు లేకుండా అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. – మెహిదీపట్నం, మే 9

సరోజినీదేవి కంటి ఆస్పత్రిలో దృష్టి రథం ప్రారంభం

దృష్టి రథాన్ని ప్రారంభించిన డాక్టర్ మోతీలాల్

మెహిదీపట్నం, మే 9: మెహదీపట్నం సరోజినీదేవి కంటి ఆస్పత్రిలో శుక్రవారం దృష్టి రథాన్ని ఎన్పీసీబీవీ, జాయింట్ డైరెక్టర్ డాక్టర్ బి. మోతిలాల్‌నాయక్ ప్రారంభించారు. అసోసియేషన్ అఫ్ కమ్యూనిటీ అప్తమాలజీ అఫ్ ఇండియా(అకాయిన్), తెలంగాణ చాప్టర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కార్యదర్శి డాక్టర్ స్వపన్ సమంత పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ మోతిలాల్ నాయక్ మాట్లాడుతూ కంటి సమస్యలతో బాధపడే వారికి ఉత్తమ వైద్యం అందించడానికి డాక్టర్లు కృషి చేయాలని అన్నారు.

రాష్ట్ర సరిహద్దుల్లో చెక్ పోస్టులు ఏర్పాటు చేయాలి

పశువులకు దాన తినిపిస్తున్న మహేశ్ అగర్వాల్, ప్రతినిధులు

కాచిగూడ, మే 9: బక్రీద్‌ను పురస్కరించుకొని పశువుల అక్రమ రవాణాను అరికట్టడానికి ప్రభుత్వం రాష్ట్ర సరిహద్దుల్లో చెక్ పోస్టులను ఏర్పాటు చేయాలని తెలంగాణ గోశాల ఫెడరేషన్ అధ్యక్షుడు మహేశ్‌అగర్వాల్ ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్, సమర్పన్ ఆధ్వర్యంలో వైష్ణవ్ గోశాలలో పశువులకు పశుదానను ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బక్రీద్‌ను గోవధకు నిరసన రోజుగా నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అక్రమంగా తరలిస్తున్న గోసంతతిని చెక్ పోస్ట్ ల వద్ద నుంచే తిరిగి పంపించివేయాలని ప్రభుత్వాన్ని కోరారు. పశువుల అక్రమ రవాణా పై రాష్ట్రవ్యాప్తంగా కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రేమ్‌చంద్‌మునోద్, మహేందర్ గుప్త, శివరాజ్, సంత్‌వాల్ మహారాజ్ తదితరులు పాల్గొన్నారు.

మనోరంజన్ కోర్టు ప్రాంగణంలో అంబలి పంపిణీ

అంబలి పంపిణీని ప్రారంభించిన బీఆర్ఎస్ లీగల్ సెల్ సభ్యులు జక్కుల లక్ష్మణ్

నాంపల్లి క్రిమినల్ కోర్టులు, మే 9 : తెలంగాణ న్యాయవాదుల సురక్ష సమితి ఆధ్వర్యంలో నాంపల్లిలోని ఎగ్జిబిషన్ మైదానం పక్కన ఉన్న మనోరంజన్ కోర్టు ప్రాంగణంలో శుక్రవారం ఉచిత అంబలి పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈనెల 2నుంచి 30వరకు అంబలి పంపిణీ కారక్రమాన్ని చేపట్టబోతున్నట్లు సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ లీగల్ సెల్ సభ్యులు, న్యాయవాది జక్కుల లక్ష్మణ్‌ను ఆహ్వానించి శాలువాతో సన్మానించారు. అనంతరం లక్ష్మణ్ మాట్లాడుతూ.. ఎండలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో న్యాయవాదులు అంబలి సేవించడంతో సేదతీరుతారని, ఆరోగ్యం దృష్ట్యా అంబలి ఉత్తమైనది తెలిపారు. గరిష్ట ఉష్ణోగ్రతల వల్ల శరీరంలో నీటిశాతం తగ్గుతున్నదని, అంబలి సేవించడం ద్వారా శరీరానికి నీటిశాతంతో పాటు ప్రోటీన్లు అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్ఎస్ఎస్ సభ్యులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

పాకిస్థాన్‌కు భారీ మూల్యం తప్పదు

హిమాయత్ నగర్‌లోని ఇస్కప్ కార్యాలయంలో జరిగిన సదస్సులో మాట్లాడుతున్న సయ్యద్ అజీజ్ పాషా

హిమాయత్ నగర్,మే 9: అమాయక ప్రజల ప్రాణాలు తీసిన పాకిస్థాన్‌కు భారీ మూల్యం తప్పదని మాజీ ఎంపీ సయ్యద్ అజీజ్ పాషా అన్నారు. ఫాసిజంపై విజయం సాధించి 80 ఏండ్లు పూర్తి అయిన సందర్భంగా శుక్రవారం హిమాయత్‌నగర్‌లోని అమృత ఎస్టేట్స్‌లో ఉన్న ఇస్కప్ రాష్ట్ర కార్యాలయంలో సదస్సు జరిగింది. ఈ సందర్భగా ఆయన మాట్లాడు తూ ఫాసిజంపై రష్యా సాధించిన స్ఫూర్తితో భారత స్వాతంత్ర్య పోరాటం మరింత ముందుకు సాగిందన్నారు. ఆ స్ఫూర్తితోనే జరిగిన అనేక విముక్తి పోరాటాలు విజయవంతమయ్యా యని తెలిపారు. పహల్గాంలో అమాయక ప్రజల ప్రాణాలను తీసిందని ఆవేదన వ్యక్తం చేశారు. భారత్, పాక్‌ల మధ్య జరిగే యుద్ధంలో భారత సైన్యం చేసే త్యాగాలకు దేశం గర్విస్తుందన్నారు. ఈ సమావేశంలో ఐఏఎల్ జాతీయ ప్రధాన కార్యదర్శి బొమ్మగాని ప్రభాకర్, ఐప్సో రాష్ట్ర సమన్వయ ప్రధాన కార్యదర్శి కేవీఎల్, ఇస్కప్ నేతలు కడారి ప్రభాకర్, ఆర్.గోపాల్, అరుణ్ కుమార్, మునీర్ పటేల్, ఆర్.శంకర్ నాయక్, విజయ లక్ష్మి, శ్రీ నివాస్ పాల్గొన్నారు.

ప్రజలకు వర్షాకాలంలో ఇబ్బందులు లేకుండా చూడాలి

టోలిచౌకిలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే కౌసర్ మొయినుద్దీన్

మెహిదీపట్నం, మే 9: ప్రజలకు వర్షాకాలంలో సమస్యలు తలెత్తకుండా జీహెచ్ఎంసీ అధికారులు చర్యలు చేపట్టాలని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొయినుద్దీన్ అన్నారు. శుక్రవారం ఆయ న టోలిచౌకి, నానల్‌నగర్ డివిజన్లో పర్యటించారు. ఈ సందర్భంగా నిర్మాణంలో ఉన్న ఎంపీ2 పైప్ లైన్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షాకాలం సమీపిస్తుండడంతో డ్రైనేజీ వ్యవస్థను పూర్తిస్థాయిలో ఆధునికీకరించాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా శాతం చెరువు, లంగర్ హౌస్ చెరువులలో ఉన్న గుర్రపు డెక్కను తొలగించాలని అన్నారు.

కేంద్ర ప్రభుత్వం రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలి

ప్రధాని మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి అధికార ప్రతినిధి నర్సింగ్‌రావు

కాచిగూడ, మే 9 : అన్ని రంగాల్లో వెనుకబడ్డ రజక కులాన్ని ఎస్సీ జాబితాలో చేర్చాలని తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి ముత్యాల నర్సింగ్‌రావు కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం బర్కత్ పుర చమన్ సమీపంలో నర్సింగ్‌రావు ఆధ్వర్యంలో రజక రిజర్వేషన్ సమితి నాయకులతో ప్రధానిమోదీ చిత్రపటాని కి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ.. జనగణనతో పాటు కులగణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మక నిర్ణయం అని అన్నా రు. పి.శ్రీనివాస్, కె.సంపత్, కృష్ణ, జి.శ్రీశై లం, చాకలి వెంకటయ్య, కె.ప్రశాంత్, భరత్, రాములు, నవీన్ కుమార్ పాల్గొన్నారు.

రేపు 'భారత్ పాఠశాల' వెబ్‌సైట్ ఆవిష్కరణ

ఖైరతాబాద్, మే 9 :మహిళా సాధికారిత, రోడ్డు భద్రతపై అవగాహన, సైబర్ సెక్యూరిటీ విద్య అంశాలతో రూపొందించిన 'భారత్ పాఠశాల' వెబ్‌సైట్‌ను ఈ నెల 11న ఆవిష్కరిస్తున్నట్లు యూనిటీ ఫౌండేషన్ సహ వ్యవస్థాపకులు వంశీ తెలిపారు. శుక్రవారం సాయంత్రం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులకు ఉపయోగపడే విధంగా ఈ వెబ్‌సైట్‌ను రూపొందించామని, ఆన్‌లైన్ వీడియోలు, శిక్షణ తరగతులు నిర్వహిస్తామన్నారు. అలాగే ఆయా అంశాలపై అవగాహన కల్పించేందుకు త్వరలోనే యూనిటీ డ్రైవ్‌ను నగరంలోని స్మృతి వ్యాలీ నుంచి ప్రారంభిస్తామని, దేశ వ్యాప్తంగా ఈ డ్రైవ్ కొనసాగుతుందన్నారు. ఈ సమావేశంలో జనార్దన్, నిఖిల్ పాల్గొన్నారు.

గృహిణిని మోసగించిన వ్యక్తి రిమాండ్

కాచిగూడ, మే 9: గృహిణిని పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసం చేసిన వ్యక్తిని కాచిగూడ పోలీసులు అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించారు. కాచిగూడ సీఐ తల్లోజు జోత్స్న వివరాల ప్రకారం.. కాచిగూడలోని మౌలానా ఆజాద్‌నగర్‌కు చెందిన భరత్(38)చిన్ననాటి స్నేహితురాలైన నాంపల్లికి చెందిన 35 ఏండ్ల మహిళను పెళ్లి చేసుకుంటానని చెప్పడంతో కట్టుకున్న భర్తకు విడాకులు ఇచ్చింది. కొన్ని రోజులుగా ఆ మహిళతో భరత్ సహజీవనం గడిపాడు. పెళ్లి చేసుకోమని ఆ మహిళ ఒత్తిడి తేవడంతో భరత్ పొంతన లేని సమాధానలు చెబుతూ తప్పించుకుని తిరుగుతున్నాడు. దీంతో మోసపోయినట్లు గ్రహించిన మహిళ కాచిగూడ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. భరత్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

క్రికెట్ బెట్టింగ్ నిర్వాహకులపై కేసు నమోదు

కాచిగూడ, మే 9: నిబంధనలకు విరుద్ధంగా ఆన్‌లైన్‌లో క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న ఇద్దరు వ్యక్తులపై కాచిగూడ పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్ఐ పి.రవి కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. కాచిగూడ ప్రాంతానికి చెందిన నవీన్‌కుమార్, సురేశ్‌శెట్టి ఇద్దరు కలిసి కాచిగూడలోని ఓ హోటల్లో గుట్టుచప్పుడు కాకుండా ఆన్‌లైన్‌లో క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తునారు. విశ్వసనీయ సమాచారం మేరకు వారిని అదుపులోకి తీసుకొని రెండు ఖరీదైన ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

సమతా కాలనీలో సమస్యల పరిష్కారానికి కృషి

టోలిచౌకి సమతా కాలనీలో పర్యటిస్తున్న కార్పొరేటర్ రషీద్ ఫర్హాజుద్దీన్

మెహిదీపట్నం, మే 9 : ప్రజలకు డ్రైనేజీ, రోడ్ల సమస్యలు లేకుండా అభివృద్ధి పను లు చేపడుతున్నామని కార్పొరేటర్ రషీద్ ఫరాజుద్దీన్ అన్నారు . శుక్రవారం టోలిచౌకి సమతా కాలనీలో కాలనీ అధ్యక్షుడు సయ్యద్ ముజీబ్ అహ్మద్‌తో కలిసి కార్పొరేటర్ పర్యటించారు.

చేయి తడిపితేనే.. తాగు నీళ్లు

బీఆర్ఎస్ నాయకుల ఎదుట గోడు వెళ్లబోసుకున్న కాలనీవాసులు

మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని నెక్నాపూర్‌లో పర్యటిస్తూ స్థానిక ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న బీఆర్ఎస్ నాయకులు

మణికొండ, మే 9: అసలే మండుతున్న ఎండలు.. ఆపై గొంతు ఎండుతున్న ప్రజలు దాహార్తి తీర్చుకునేందుకు అగచాట్లు పడుతున్నారు. సమయానికి తాగునీటి సరఫరా రాక ఇదేమిటని ప్రశ్నిస్తే జలమండలి లైన్‌మెన్లు ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం.. కాదంటే డబ్బులు ఇచ్చేవారికి మాత్రమే నీటి సరఫరా అందిస్తూ అనుకూలం ఉన్న వారికే గంటల తరబడి సరఫరా చేస్తున్నారంటూ కాలనీల ప్రజలు మండిపడుతున్నారు. వేసవి కాలంలో అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు తాగునీటిని సరాపారా చేయాల్సిన జలమండలి యంత్రాంగం, ఉన్నతాధికారులు సైతం అనుకూలంగా ఉన్న అపార్ట్మెంట్ వాసులకు బల్క్ గా నీటి కనెక్షన్ ఇస్తూ కాలనీలలో నివాసం ఉంటున్న ప్రజలకు నీటిని అందించడంలో పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారు అంటూ కాలనీల ప్రజలు ఆరోపిస్తున్నారు.

● 'గుడ్ మార్నింగ్ మణికొండ' పేరిట భారత రాష్ట్ర సమితి పార్టీ మణికొండ మునిసిపాలిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నెక్నంపూర్ పరిధిలోని అల్కాపూర్ రోడ్డు 1 పరిసరప్రాంత ప్రజలను కలుసుకొని స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై బి.ఆర్.ఎస్ నాయకులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నాయకుల దృష్టికి తీసుకువచ్చారు.

● జలమండలి లైన్‌మెన్లు వారి ఇష్టానుసారం వ్యవహరిస్తూ ఇష్టం ఉన్న ప్రాంతంలో 2 గంటల మంచినీటి సరఫరా చేపట్టి, మిగతా ప్రాంతాల్లో సమయ పాలన లేకుండా నీటిని సరఫరా చేస్తున్నారావాపోయారు. ఇకపోతే స్పోర్ట్స్ పార్కులో గల నీటి రిజర్వాయర్ ను నామమాత్రంగా ఫిబ్రవరి 6న మొదలు పెట్టి ఇప్పటికి నీటి సరఫరా చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

● ప్రఖ్యాతి చెందిన అలకపూర్ కాలనీలో ఖాళీ స్థలాలతో పాటు వీధులన్నీ చెత్తాచెదారం దర్శనమిస్తున్నాయన్నారు.

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై జలమండలి మున్సిపల్ శాఖ అధికారులు ప్రత్యేక చొరవ చూపి పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని మణికొండ మున్సిపల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు గుట్టమీది నరేందర్, అందె లక్ష్మణ్ రావు, బొమ్ము ఉపేందర్‌నాథ్‌రెడ్డి , షేక్ ఆరీఫ్ మహమ్మద్, రాజేంద్ర ప్రసాద్, సుమనళిని, బొడ్డు శ్రీధర్, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

మహిళ పై దాడి .. కేసు నమోదు

బంజారాహిల్స్, మే 9: భర్తతో పాటు అత్తామామలు తనను వేధింపులకు గురి చేయడంతో పాటు తన సంపాదనతో కట్టిన ఇంట్లోంచి తరిమివేశారంటూ ఓ మహిళ ఇచ్చిన ఫిర్యాదుతో బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. గుల్షన్ కాలనీకి చెందిన మరియమ్ అనే మహిళకు బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 14లోని వెంకటేశ్వరనగర్‌లో నివాసం ఉంటున్న అబ్దుల్ సత్తార్‌తో పెళ్లి కాగా వారికి ముగ్గురు పిల్లలున్నారు. పెండ్లైన తర్వాత మరియమ్ సంపాదనతో ఇంటి మొదటి ఫ్లోర్‌ను నిర్మించారు. కాగా ఇటీవల భర్త సత్తార్‌తో పాటు అత్త షాహిదా బేగం, ఆడపడుచు సమ్రీన్ బేగంతో గొడవలు ప్రారంభమ య్యాయి. దీంతో ఆమెను సత్తార్‌తో పాటు అతడి కుటుంబ సభ్యులు ఇంట్లోంచి వెళ్లగొట్టారు. నెల రోజుల తర్వాత వచ్చి చూడగా ఆమె డబ్బులతో కట్టిన మొదటి ఫ్లోర్‌ను వేరే వ్యక్తులకు లీజుకు ఇవ్వడంతో పాటు ఆమె గదిలో ఉన్న బంగారం, ఇతర వస్తువులను తరలించారు. బాధితురాలు వారిని ప్రశ్నించగా దాడి చేయడంతో పాటు బెదిరింపులకు గురిచేశారు. మరియమ్ ఫిర్యాదుతో బంజారాహిల్స్ పోలీసులు సత్తార్‌తో పాటు అతడి కుటుంబసభ్యులపై బీఎన్ఎస్ 74, 85, 115(2) రెడ్ విత్ 3(5) సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ముగ్గురు యువకులు అరెస్టు

ఖైరతాబాద్, మే 9 : స్విగ్గీ బాయ్ ఫోన్ అపహరించిన కేసులో ముగ్గురు యువకులను పోలీసులు అరెస్టు చేశారు. పంజాగుట్ట పోలీసుల కథనం ప్రకారం.. యూసుఫ్‌గూడకు చెందిన జావిద్ ఈ నెల 5న రాత్రి ఓ ఆర్డర్ డెలివరీ పంజాగుట్టకు వస్తున్నాడు. పీర్జాదిగూడకు చెందిన ప్రమోద్, శ్రావణ్, రాజేశ్, మహశ్ ద్విచక్ర వాహనాలపై వచ్చి అతడి ఫోన్‌ను లాక్కొని పారిపోయారు. బాధితుడి ఫిర్యాదు మేరకు ముగ్గురు నిందితులను పట్టుకున్నారు.

కేసులు వెనక్కి తీసుకోకుంటే..

రియల్ ఎస్టేట్ సంస్థ మాజీ డైరెక్టర్‌పై కేసు

బంజారాహిల్స్,మే 9: తన మీద పెట్టిన కేసులను వెనక్కి తీసుకోకపోతే సోషల్ మీడియాలో మార్ఫింగ్ ఫొటోలు పెట్టి పరువు తీస్తానంటూ బెదిరించిన వ్యక్తిపై బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళ్తే.. బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 12లోని ఎమ్మెల్యే కాలనీలోని మేరీ సువర్ణ భూమి రిసార్ట్స్ సంస్థలో గతంలో డైరెక్టర్‌గా పనిచేసిన మంచాల సాయిసుధాకర్ అనే వ్యక్తి పలు రకాలైన మోసాలకు పాల్పడడంతో సంస్థ నిర్వాహకులు అతడిపై ఛీటింగ్ కేసులు పెట్టారు. దీంతో అతడు అరెస్టు అయి జైలుకు వెళ్లి వచ్చాడు. దీంతో ఎలాగైనా సంస్థ ప్రతిష్టను దెబ్బతీయాలనే ఉద్దేశంతో కొంతకాలంగా మార్ఫింగ్ ఫొటోలతో బ్లాక్‌మెయిల్ చేయడం ప్రారంభించాడు. తనమీద పెట్టిన కేసులను వెనక్కి తీసుకోకపోతే ఫొటోలను సోషల్ మీడియాలో పెట్టి పరువు తీస్తానంటూ బెదిరిస్తుండడంతో సంస్థ డైరెక్టర్ శుక్రవారం బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో నిందితుడు సాయి సుధాకర్ మీద బీఎన్ఎస్ 336(4), 79, 351(2), 49 సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

దూర విద్య డిగ్రీ కోర్సుల పరీక్ష తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ : ఉస్మానియా యూనివర్సిటీ దూర విద్యా కేంద్రమైన ప్రొఫెసర్ జి.రామ్‌రెడ్డి సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ (పీజీఆర్ఆర్ సీడీఈ) ద్వారా అందించే డిగ్రీ కోర్సుల పరీక్ష తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. బీఏ, బీకాం, బీబీఏ తదితర కోర్సుల మొదటి, రెండు, మూడో సంవత్సరం రెగ్యులర్, బ్యాక్ లాగ్ పరీక్షలను ఈ నెల 29వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు చెప్పారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవాలని సూచించారు.

విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

మెహదీపట్నం మే 9: విద్యుత్ లైన్లలో మరమ్మత్తుల కారణంగా ఆసిఫ్ నగర్ విద్యుత్ సబ్ డివిజన్ పరిధిలో శనివారం విద్యుత్ సరఫరా సీబీడీ ఏడీ ఓ ప్రకటనలో తెలిపారు.

ఉదయం 9 నుంచి 9:30 వరకు..

ఇంపీరియల్ గార్డెన్, మొగల్ ఏజెన్సీ అపార్ట్మెంట్, మోర్ సూపర్ మార్కెట్ ఏరియా, శాంతినగర్, విజయనగర్ కాలనీ, లక్ష్మీనగర్, పోలీస్ క్వార్టర్స్, మోతీ మహల్ సాదత్ నగర్, హీరాఖానా ప్రాంతాలు.

ఉదయం 9:30 నుంచి 10 వరకు..

ప్రోఆగ్రో సీడ్స్, సూర్యనగర్, చాబ్రా ఎన్క్లవ్ ప్రాంతాలలో విద్యుత్ ఉండదు.

ఉదయం10 నుంచి10:30వరకు..

అమీనామసీద్, పార్లమెంట్ కాలనీ గేట్ నంబర్ 2,4, అరవిందనగర్, అజీజ్ బాగ్, రాహుల్ కాలనీ, రెయిన్బో అపార్ట్మెంట్స్, పాస్పోర్ట్ ఆఫీస్, ఆదిత్య టవర్స్, ఆనంద్ విహార అపార్ట్మెంట్స్, లంగర్ హౌస్ క్రాస్ రోడ్, పెన్షన్ పుర, గొల్లబస్తీ, బాగ్దాద్ కాలనీ, అమ్మద్ కాలనీ, కంపెనీ బాగ్, మిలటరీ హాస్పిటల్, ఇంద్రానగర్, ఫ్లోర్ మిల్ ప్రాంతాలు..

ఉదయం10:30 నుంచి 11 వరకు..

సాలార్జంగ్ కాలనీ గ్రేవ్ యార్డ్, మిలటరీ ఏరియా, సంతోష్ నగర్ ఎస్బిఐ కాలనీ అంబా గార్డెన్, గుడిమల్కాపూర్,కాంతి నగర్, జీవన్ కల్యాణ్ నగర్, విజయ్ సాయి అపార్ట్మెంట్స్, హుడా కాలనీ, సాయి గార్డెన్ దేవరత్న అపార్ట్మెంట్ గణేశ్ రెసిడెన్సి

మధ్యాహ్నం 3: 30 నుంచి 4:30 వరకు..

గుల్షన్ కాలనీ, వినాయక్ నగర్, పిస్ సిటీ కాలనీ, లక్ష్మణ్ నగర్ వినోబా నగర్, జై హింద్ నగర్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫ